## పాడి రైతులు జాగ్రత్తగా ఉండాలి

### - పశు వైద్యులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డి

**షాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అల్పపీడ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు, పాడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని షాబాద్, రేగడి దోస్ డ ప పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డిలు బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో పశువుల పెంపకం దారులు జాగ్రత్తలు వహించాలన్నారు. మేకలను, గొర్రెను లోతట్టు ప్రాంతాల్లో మేత మేపడానికి తీసుకు వెళ్ళరాదన్నారు. భారీ వర్షాలతో పాటు ఈదురుగాలు, పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున పశువుల ను వర్షం పడేటప్పుడు చెట్ల కింద కట్టేయకుండా పశువుల పాకలో ఉన్న ఉంచి మేత, నీళ్ల అందుబా టులో ఉంచాలన్నారు. విద్యుత్ కరెంటు పోల్స్ దగ్గర పశువులను కట్టేయరాదన్నారు. వైర్ల దగ్గర పశువులను ఉంచితే షాక్ కొట్టి ప్రమాదం ఉందన్నారు. తగు జాగ్రత్తలతో పశువులను కాపాడుకోవాలని సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వర్షపు నీటిలో ప్రాణాంతక కలుషిత జలం

### -అంచుకుంట చెరువు ఆగం ఆగం

### -ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలని మొర

**నందిగామ ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఇపటికే పరిశ్రమలు వదిలే వాయుకాలుష్యంతో సతమతమవుతున్న అప్పా రెడ్డి గూడ గ్రామస్తులకు, వర్షపు నీటిలో రసాయన జల కాలుష్యం విడుదల చేయడంతో మరో సరికొత్త సమస్య తలెత్తింది. భారీ వర్షానికి షాద్నగర్ మీదుగా వర్షపునీరు ప్రవహించడంతో అదే అదునుగా భావించి ఆ నీటిలో కొందరు పరిశ్రమ నిర్వాహకులు కలుషిత జలాలు విడుదల చేశారు. ఆ నీరు అంచుకుట్ట చెరువులోకి రావడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు భూగర్భ జలంలోకి ఇంకి తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిన్నంతర గారి ప్రభు, వెండితెర నటుడు శ్రీశైలం గౌడ్ (జూనియర్ చిరంజీవి)విచారం వెలిబుచ్చారు. చేపల పెంపకం దేవుడెరుగు గానీ నీటితో చర్మ వ్యాధులు సంభవించి రోగాల వారిని పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వ్యర్థపు జలాలను అంచుకుంట చెరువులోకి రాకుండా అరికట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.



అంచుకుంట చెరువులోకి ప్రవహిస్తున్న కలుషిత రసాయన వ్యర్థపు జలాలు.

## జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు : డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ, ప్రైమరీ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు గురువారం (14న) ప్రభుత్వం సెలవు ప్రకటించినట్లు మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు 14న గురువారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సెలవు ప్రకటించినట్లు డిఇఓ విజయకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి క్షేత్రస్థాయి పర్యవేక్షణ

**పరిగి ఆగస్టు 13 ప్రభాతవార్త :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసులు నిరంతరం సిద్ధంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి (ఐ.పీ.ఎస్ ) పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పరిగి డిఎస్పి కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్. బుధవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బంది గౌరవవందనం సమర్పించారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలోని రికార్డులను, ముఖ్యమైన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి,జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు కీలక సూచనలు చేశారు..వరదలు, ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితులలో ప్రజల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు తక్షణమే స్పందించి, సహాయ చర్యలు చేపట్టాలని, క్రింది స్థాయి సిబ్బందిని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచి, క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలకు వారిని సమాయత్తం చేయాలని పోలీసులకు సూచించారు.. పెండింగ్‌లో ఉన్న కేసు ఫైళ్లను వెంటనే పూర్తి చేయాలని, న్యాయ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎస్పీ ఆదేశించారు..ఈ పర్యటనలో పరిగి డిఎస్పి శ్రీనివాస్ , పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వానలతో జాగ్రత్త..

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** నిరంతర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపా రు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రా నున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరికి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్‌ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అధికారులందరు హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లాలో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని, ప్రజలకు, పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్‌బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలు గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్‌తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలు గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీ ల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, తెలిపారు. ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులు పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లు అప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. అంగన్వాడి స్కూల్స్, రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్‌ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. జిల్లా లో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు, అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎఎన్ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్‌పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగ కుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువేల దగ్గరకు ప్రజలు ఎవ్వ రు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుం దన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్‌తో రెడిగా ఉంటారని తెలి పారు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలుతో సమన్వయం చేసుకుంటామ న్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్య వసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7995061192, 0841623 5291కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈసమావే శంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసా ద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డిఒ వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## రాజకీయ పార్టీలకు షోకాజ్ నోటీసులు

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

నాలుగు పార్టీలకు (రాజకీయ పార్టీలకు) తెలంగాణ ఎన్నికల కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ రికార్డుల ప్రకారం ఆల్ ఇండియా బిసి, ఓబిసి, పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఈ నాలుగు పార్టీల గత 06సంవత్సరాలుగా జరిగిన లోకసభ ఎన్నికలలో గాని, లేదా ఏదైనా శాసనసభ ఎన్నికల్లో ఆయా పార్టీల తరపున అభ్యర్థులను నెలబెట్టలేదన్నారు. దీంతో ఎన్నికల కమిషన్ వారు తన అధికారాలను వినియోగించుకుంటూ పై నాలుగు పార్టీలను రిజిష్టర్ ఆన్ రికగ్నైజ్డ్ పార్టీల జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదిస్తూ తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి షోకాజ్ నోటీసులు ఈ నెల 12న జారీ చేసినట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శి నుంచి అఫిడవిట్, పార్టీ ఆధారపడాలని ప్రతిపాధించిన అన్ని సహాయక పత్రాలతో ఈ నెల 25వ తేదీ నాటికి ముఖ్య తెలంగాణ ఎన్నికల అధికారికి ప్రత్యక్షంగా సమర్పించాలని ఆదేశించటం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పైన పేర్కొన్న తేదీల నాటికి పార్టీల నుంచి ఎటువంటి సమాధానం రానిచో ఈ విషయంలో పైన తెలిపిన పార్టీలు ఏమి చెప్పలేదని భావించబడుతుందని అన్నారు. ఈ పార్టీలపై ఇకపై సంప్రదించకుండ ఎలక్షన్ కమిషన్ వారు తగిన ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

### -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్షను వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.ఎస్.శ్రీనివాస్ రెడ్డి విధించినట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ విషయమై ఎస్పీ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని, ఆమె భర్త మిర్యాల రాజు, అతని పెదనాన్న కుమారుడు మల్లేశం కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసయ్యాడు. తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా, మృతురాలు భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 2012 మే 29న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ లచ్చిరామ్ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా.ఎస్.శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని, నిందితులు మిర్యాలరాజు, మల్లేశం లను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు, ప్రాసిక్యూషన్ అధికారుల కు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్,అప్పటి ఎస్ఐ శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్.నరేందర్, లైజన్ ఆఫీసర్ బి.వీరన్న ఎస్పీ ప్రశంసించారు. నేరస్థులకు శిక్ష పడినప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని, మరొకరు నేరం చేసేందుకు వెనుకడుగు వేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పోలీసులు ఆధునిక టెక్నాలజీ వినియోగించాలి

**మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త :** మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో రెండు రోజుల డ్రోన్ టెక్నాలజీ - సైబర్ సెక్యూరిటీ - ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌ను పోలీసు విధులలో వినియోగించడం" పై రిఫ్రెషర్ ట్రైనింగ్ కోర్సును విజయవంతంగా నిర్వహించామని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి తెలిపారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో రిఫ్రెషర్ ట్రైనింగ్ కోర్సుపై రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమాఇన్న బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 100 మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శిక్షణలో భాగంగా నిష్ణాతులైన సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా నేర నియంత్రణ, భద్రతా వ్యవస్థల బలోపేతం, డిజిటల్ ఫోరెన్సిక్ పద్ధతులు, ఇంటెలిజెంట్ సర్వైలెన్స్ సిస్టం వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పోలీస్ సిబ్బంది సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని, ప్రజా భద్రతను మరింత సమర్థవంతంగా కాపాడడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.డ్రోన్ టెక్నాలజీ వినియోగం వల్ల ట్రాఫిక్ జామ్లను గుర్తించడం, అనుమానాస్పద వ్యక్తులు కదలికలను గుర్తించడం, ప్రజలు ఎక్కువగా గుమి కూడిన ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాల్లో సహాయకారిగా ఉంటుందని అన్నారు. అదే విదంగా పోలీసుల రోజువారి విధులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వల్ల సైబర్ నేరాలను అరికట్టడం, నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం వంటి వాటిలో సహాయకారిగా ఉంటుందని పేర్కొన్నారు. అంతే కాకుండా సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ పొందడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు వివిధ సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్లను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎథికల్ హ్యాకింగ్ నిపుణులు కె.అఖిలేష్ రావు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులు నిఖిల్ గుండా, పర్సనాలిటీ డెవలప్మెంట్, హ్యాండ్ రైటింగ్ నిపుణుడు మల్లికార్జున రావు, ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవి విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు కె ఎస్ రవి కుమార్, చంద్రశేఖర్, రాంబాబు, కిరణ్ కుమార్, మంజుల, కళాశాల సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన టెక్నాలజీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు

## గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : అదనపు కలెక్టర్ సుధీర్




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** గిరిజ నుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆది కర్మయోగి అభియాన్‌లో భాగంగా గిరిజ నుల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధ్యక్షతన అ నుబంధ శాఖల అధికారులతో ఓరియంటేషన్ వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 13 మండలాల్లోని 31 గ్రామపంచాయతీలలో గిరిజ నులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలు అమలుపరచాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల అవసరాలు గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇల్లు,రేషన్, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాలకు అ నుసంధాన రోడ్లు, తాగునీటి పైపులై న్లు, విద్యుత్తు సరఫరాతో పాటు ఇం టర్నెట్ సదుపాయాలు కలిగించేలా అధికారులు పనిచేయాలన్నారు. గిరిజనుల ఆరోగ్య భద్రతకు గాను ఇన్సూరెన్స్ నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గిరిజ నుల సమస్యలపై సమావేశాలు నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వర్క్ షాప్‌లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈవో రేణుకా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు రవి, చల్మారెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబులతో అ నుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టటానికి చర్యలు

### -సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

### -మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టటానికి చర్యలు తీసుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరు మాధక ద్రవ్యాలను నిరోధించటానికి బాధ్యత వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పిలుపునిచ్చారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో, సిబ్బందితో మాధక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, జిల్లా సంక్షేమ అధికారి శారద, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయ, పలు శాఖల అధికారులతో,సిబ్బందితో కలిసి ఆమె చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ఆరోగ్యానికి హానికరమైన మాధక ద్రవ్యాలను నిరోధించటానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు.డ్రగ్స్ సమాజ రహితమే లక్ష్యంగా యువత పాటుపడాలన్నారు. మాధక ద్రవ్యాల నివారణపై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. డ్రగ్స్ తీసుకునే వారి, అక్రమ రవాణా చేసే వారి గురించి తెలిసిన సమాచారాన్ని 1908టోల్‌ఫ్రీనెంబరుకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా ప్రతిజ్ఞ చేయించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ప్రతిజ్ఞ చేసిన అధికారుల దృశ్యం

## ఇళ్లపై జెండా ఎగురవేసి జాతీయసమైక్యతను చాటాలి: ఎంపీ




తిరంగా యాత్రలో పాల్గొన్న ఎంపీ రాజేందర్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. మేడ్చల్ నియోజకవర్గం ఘట్‌కేసర్ గ్రామీణ మండలంలో బుధవారం జరిగిన తిరంగా ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డిలు పాల్గొన్నారు. కొర్రెముల రోడ్డులోని స్టేట్‌బ్యాంక్ నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ నారపల్లి చౌరస్తా వరకు కొనసాగింది. బిజెపి నాయకులు జాతీయజెండాలను చేతబూని భారత్‌మాతాకి జై, వందేమాతరం అంటూ ఉత్సాహంగా ర్యాలీని జరిపారు. అనంతరం ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో ప్రతి ఒక్కరూ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, కన్వీనర్ గాలి సంపత్, మండలాలశాఖ అధ్యక్షులు బసవరాజుగౌడ్, ఏర్పుల మహేశ్, రాంపల్లి గిరిగౌడ్, మున్సిపాలిటీల అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్‌గౌడ్, సాల్వేరు రఘు, మురళీ, రాజారమేశ్, మహిళామోర్చ, యువమోర్చ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

### -ఇరుకు రహదారితో ఇబ్బందులెన్నో

**నందిగామ ఆగస్టు 13 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో బుధవారం షాద్నగర్ నుండి నర్సప్పగూడ వెళ్తున్న ప్రైవేట్ స్కూల్ బస్ త్రుటిలో ప్రమాదం నుండి బయటపడి విద్యార్థుల సురక్షితంగా బయటపడ్డారు. స్కూల్ బస్ వెళ్లే సమయంలో ఎదురుగా బస్సు రావడంతో స్కూల్ బస్సును పక్కకు తప్పించే క్రమంలో మిషన్ భగీరథ కోసం తీసిన గోతుల్లో దిగబడిపోయింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రహదారిని ఇరువైపులా విస్తరించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆలయ ఉత్సవాలు



రామాయంపేటలో అమ్మవారి ఊరేగింపు దృశ్యం

**రామాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రామయంపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అష్టమ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆర్యవైశ్య మహిళలచే కలశాల ఊరేగింపు, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకము, గణపతి హోమము, తీర్థప్రసాద వితరణ గావించారు. తదుపరి అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గుండు సత్యనారాయణ, సెక్రటరీ ఎనిశెట్టి అశోక్, కమిటీ మెంబర్లు చిగుళ్లపల్లి వెంకటేశం, వైశ్యసంఘం సెక్రెటరీ పల్లెర్ల రమేష్, తోట గగన్, యాద నాగరాజ్, తోట కిరణ్, కందుకూరు శ్రీనివాస్, ఇమ్మడి శ్రీనివాస్, గజవాడ శ్రీనివాస్, కాసం రాజు, కాసం సంతోష్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్, సెక్రెటరీ కొమ్మర్ల లావణ్య, కోశాధికారి గుండు శ్యామల, పిఆర్ఓ కొండేరి మోలిక, మహంకాళి దేవస్థానం డైరెక్టర్ దారం సంతోష్, కాముని శంకరయ్య, ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులే స్వయంగా రోడ్డుకు మరమ్మతులు



మనూర్‌లో రోడ్డును బాగుచేసుకుంటున్న గ్రామస్థులు

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఆ గ్రామస్థులు తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వారే పరిష్కరించుకునేందుకు నడుం బిగించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో నిత్యం గ్రామస్థులతో పాటు జహీరాబాద్ నుంచి నారాయణఖేడ్ వైపు వెళ్లే వాహనచోదకులు పాట్లుపాడుతూ వస్తున్నారు. చిన్నపాటి చినుకులు కురిసినా అటుగా ప్రయాణించడం నరకంగా మారడంతో గ్రామస్థులు తమ స్వంతఖర్చులతో రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి నిత్యం వందలాది వాహనాలు తిరిగాడే రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయించాలని ప్రజలు యం. మల్లేష్, మాణిక్, హన్మారెడ్డి, నర్సింహారెడ్డి, దస్తగిరి, నర్సింలు తదితరులు సూచించారు.

## భారీవర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

-ఎస్ఐ దోమ సుజిత్

**న్యాల్‌కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రానున్న మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ దోమ సుజిత్ మండల ప్రజలకు సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి గడప దాటరాదన్నారు. గ్రామ శివారులోని వాగులు, వంకలు, చెరువులు పొంగి బొర్లే అవకాశాలు ఉంటాయని, అందుకు చేపలు పట్టేందుకు, సరదాగా వీక్షించేందుకు ప్రజలు వెళ్లవద్దన్నారు. పాడుబడిన ఇండ్లలో ఉండకూదని సూచించారు. అత్యవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలని, ఆదుకుంటామని ఎస్ఐ దోమ సుజిత వివరించారు.

## టిఎల్ఎం మేళాను ప్రారంభించిన ఎంఈఓ



టిఎల్ఎంమేళా కార్యక్రమాన్నిప్రారంభిస్తున్న ఎంఈఓ నాగారం శ్రీనివాస్

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలస్థాయి టిఎల్ఎం మేళా కార్యక్రమాన్ని బుధవారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో కడ్పల్, వాసర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మంజుల దేశ్‌పాండే, సిర్గాపూర్ కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఐఎస్, ఐఈఆర్‌టిలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

-పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ శంకర్ సూచన



పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ శంకర్

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
భారీవర్షాలు కురుస్తున్న కారణంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ శంకర్ సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం అయి పలుసూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసినందున కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నీటినిల్వలు, చెరువులు, వాగులు ఉప్పొంగేప్రమాదం ఉన్నప్రాంతాలను ముందస్తుగా పరిశీలించి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో మండలకార్యాలయానికి చేరవేయాలని ఆదేశం చారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ...

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రధానమంత్రి పిలుపుమేరకు మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నపేట ఉన్నతపాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీనిర్వహించారు. ఘర్‌ఘర్‌తిరంగా, హర్‌ఘర్‌తిరంగా అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలోఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రావణ్, రమేష్, యాదయ్య, భట్టు నాగరాజు, శ్రీహరి, కృష్ణకాంత్, మోహన్‌రావు, ఇందిరా, మహబూబ్‌తో పాటు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

-పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి
-బిహెచ్ఈఎల్ ఈడిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
అర్హత ఉన్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఈఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఈఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాలను అర్హత కలిగిన స్థానికులతో చేపడితే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీరడంతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనికి స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశామని, సెప్టెంబర్ 12వ తారీఖులోగా దరఖాస్తులు చేసుకోవాలని నిరుద్యోగులకు సూచించామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాలకు భవన నిర్మాణానికి పరిశ్రమ సిఎస్ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలోగల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మించేందుకు సహకారం అందించాలన్నారు. సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈడి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. సమావేశంలో బిహెచ్ఈఎల్ ఎజిఎం సురన్‌ప్రసాద్ పాల్గొన్నారు.



బిహెచ్ఈఎల్ ఈడితో సమావేశం అయిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

# నల్లవాగు జలాశయాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

-నల్లవాగు జలాశయం, కమలాపూర్ చెరువులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాభారతి



నల్లవాగు జలాశయాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాభారతి

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలంలోని నల్లవాగు జలాశయాన్ని బుధవారం నారాయణఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా భారతి సందర్శించారు. జాలల స్టోరేజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా భారతి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అందుకు రైతులు, ప్రజలు, వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టులో వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికి అప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ హేమంత్, ఏఈ శ్రీవర్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**కమలాపూర్ చెరువును పరిశీలించిన సబ్ కలెక్టర్...**

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కమలాపూర్ చెరువును బుధవారం సబ్ కలెక్టర్ ఉమా భారతి పరిశీలించారు. రానున్న మూడు రోజులు భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కమలాపూర్ చెరువు పరిస్థితులను సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, సీనియర్ అసిస్టెంట్ ఖాజామియా తదితరులు ఉన్నారు.

## భారతీనగర్ డివిజన్‌లో సిసి రోడ్డుకు శ్రీకారం

-భూమిపూజలు చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధూ



సిసిరోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో 97లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డిలు భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో నిర్మించడంతో పాటు స్లోప్స్‌ను సక్రమంగా పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రణాళికబద్ధంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహన్‌గౌడ్, నాగమణి, మాజీ సొసైటీ డైరెక్టర్లు నారాయణగౌడ్, సుబ్బారావు నీలకంఠ, నాయకులు భాస్కర్‌ముదిరాజ్, సంపత్‌గౌడ్, సురేందర్, చిన్న, శ్రీనివాస్, లక్ష్మి, సంగమ్మ, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, సుదర్శన్‌రెడ్డి, గిరి, నరేందర్ పాల్గొన్నారు.

## పార్క్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న జలవిహార్ పార్క్‌లో 1కోటి రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. పార్క్‌లో మిగిలి ఉన్న ప్రహరీగోడ, ఆర్చ్ సైన్‌బోర్డు, గాంధీవిగ్రహం చుట్టూ పాత్‌వే, స్టెప్స్, గ్రిల్స్ తదితర పనులకు ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులకు సూచించారు. 30 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, ప్లే ఎక్విప్‌మెంట్ పరికరాలను పరిశీలించి త్వరలోనే పార్కును పెద్ద ఎత్తున హంగు ఆర్భాటంతో ప్రారంభిస్తామన్నారు. పార్క్‌లో ఎలక్ట్రికల్‌శాఖ ద్వారా లైటింగ్, యుబిడి ద్వారా గార్డెనింగ్ మంజూరు అయినా ఇంకా పనులు ప్రారంభం కాలేదని, త్వరగా సంబంధిత అధికారులతో సమావేశం అయి పనులను ప్రారంభించాలని కార్పొరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, నాయకులు పీటర్, స్రామాట్, రవి, నాగభూషణం, హన్మంతు, మల్లేష్, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎఎంజివాచ్ విజయ్‌మోహన్, ఎస్ఎస్ కేశవులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ దేవేందర్, ఎఈ దివ్య, విద్యుత్ ఎఈ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే



నల్లవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టులోకి ఎంత మొత్తంలో నీరు చేరిందని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్, జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం

-ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రపంచవిజ్ఞాన అభివృద్ధిలో భారతీయశాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగాతీసుకొని ప్రతివిద్యార్థి సైన్స్‌అండ్‌టెక్నాలజీలో తమవంతు పాత్రనుపోషించాలని తిరువనంతపురం ఇస్రోశాస్త్రవేత్త హర్షవర్ధన్‌రెడ్డిఅన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నారాయణఖేడ్‌లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన-విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్‌రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలస్థాయి నుండి విజ్ఞానంపట్ల అవగాహనపెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఇస్రోశాస్త్రవేత్తలు అనేకరకాలైనటువంటి ఆవిష్కరణలు చేశారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులడిగిన అనేకప్రశ్నలకు తగిన సలహాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్‌గౌడ్, ఉపాధ్యాయులు రాజశేఖర్, వెంకట్రావు, రాజయ్య చంద్రశేఖర్, లక్ష్మణరావు, ధన్సింగ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఎన్టీయులో ఘనంగా 14వ ఓరియంటేషన్ దినోత్సవం





ఓరియంటేషన్‌డేలో మాట్లాడుతున్న అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, పాల్గొన్న విద్యార్థులు, పోషకులు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయులో బుధవారం నిర్వహించిన 14వ ఓరియంటేషన్ దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సుల్తాన్‌పూర్ జెఎన్టీయుహెచ్‌లో విద్యను అందుకునేందుకు సీటు దొరకడం అదృష్టంగా భావిస్తూ క్రమశిక్షణతో ఉన్నతవిద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ కె.విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న వాటిని కారణాలుగా చూపుతూ చదువుకోకుండా విద్యను తప్పుదోవ పట్టించుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులు విద్యార్థులపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలగా పేరున్న మన కళాశాలలో సీటునదక్కడం సంతోషకరంగా భావిస్తూ క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతశిఖరాలకు చేరు కోవాలని సూచించారు. ఈవిద్యాసంవత్సరంనుంచి ఆర్ 25రెగ్యులేషన్స్ ప్రకారం జెఎన్టీయు అన్ని కళాశాలలకు ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం, ఒకే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్లేస్‌మెంట్స్ జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రాఘవేంద్రరావు, విభాగ అధిపతులు డాక్టర్ ఎం.శైలజ, వి. రజనీష్, డాక్టర్

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన నాగరాజుకు మెరుగైన వైద్యం అందుకునేందుకు బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి 19వేల5వందల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. కార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదవరావుపాటిల్, కిరణ్‌రావుపాటిల్, రమేష్, నర్సాగౌడ్, రాజా గౌడ్, ప్రశాంత్‌సాగర్, మహేందర్‌గౌడ్, టింకు పటేల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టులు అందచేసిన దాతలు

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కందిలోని లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు దాతలు కాశీనాథ్, వైఎం మోహన్‌రెడ్డిలు తమ వంతుగా టై బెల్టు, ఐడి కార్డులను బుధవారం అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతచదువులు అందుకోవాలని దాతలు కాశీనాథ్, మోహన్‌రెడ్డిలు విద్యార్థులకు సూచించారు.

## డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

-బిహెచ్ఈఎల్ కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ



విద్యార్థులతో ప్రతిజ్ఞచేయిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
బిహెచ్ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, డగ్స్‌రహిత సమాజనిర్మాణానికి తమవంతు సహకారమందిస్తామని విద్యార్థులుప్రతిజ్ఞబూనారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలు, కమిషనర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మాదకద్రవ్యాల నివారణకు నిర్వహించిన సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు సామూహికంగా ప్రతిజ్ఞచేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ యువతే దేశానికి వెన్నెముక అని, యువత సన్మార్గంలో పయనిస్తే సమాజం ప్రశాంతంగా అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. అక్రమ సంపాదనకోసం కొందరు అక్రమార్కులు అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమవ్యాపారాలుచేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించి మంచి భవిష్యత్తును తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాశీఅన్నపూర్ణ ఆలయంలో ప్రత్యేకపూజలు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మండలకేంద్రమైన చౌటకూరులోని శ్రీకాశీఅన్నపూర్ణ ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని బుధవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పంచామృతంతో అభిషేకం నిర్వహించి రంగు రంగుపూలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

-వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి

**మునిపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని మార్కెట్‌కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మునిపల్లి ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ తనస్వంతఖర్చుతో స్పోర్ట్స్ యూనిఫామ్, బూట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్నివసతులతో కూడిన మెరుగైన విద్య లభిస్తుందని, ప్రాథమికస్థాయిలో చదువులకోసం పిల్లలని ప్రయివేటుకి పంపకుండా అన్ని అర్హతలుగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్న ప్రభుత్వ బడులకి పిల్లలని పంపాలని సూచించారు. విద్యాశాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండడంతో, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకి ఉచిత విద్యుత్తుతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడులకి కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తున్నారని, పిల్లలచదువులకోసం తల్లిదండ్రులు ఆర్థికభారంతో చితికిపోవద్దన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ప్రోత్సాహంతో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి ప్రయివేటు విద్యార్థులమాదిరి స్పోర్ట్స్‌యూనిఫామ్, షూ అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో దామోదర నర్సింహ సహకారంతో త్వరలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో అన్ని హంగులతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకి సంబందించిన ఏసమస్య ఉన్నా తనదృష్టికి తీసుకురావాలన్నారు. మండల విద్యాధికారి భీమ్‌సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకి స్పోర్ట్స్ యూనిఫామ్, షూ అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, మండల విద్యాధికారి భీమ్‌సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, నాగభూషణం, నాయకులు బాలాజీ, నర్సింలు, వినయ్‌కుమార్, నవీన్, ప్రశాంత్, భీమన్న, కేదరనాథ్, ప్రభాకర్, ప్రభుదాస్, నరేష్, మహేష్, విఠ్ఠల్‌రెడ్డి, ఎల్లగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుస్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంది ఐఐటిలో నషా ముక్త్ భారత్ అభియాన్

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంది ఐఐటిలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల సరఫరా ముఠాలు విద్యార్థులను లక్ష్యంగాచేసుకుని మాదకద్రవ్యాలకు అలవాటుపడేలా ప్రేరేపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయాశాఖల సమన్వయంతో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై కఠినచర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె.లలితాకుమారి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను సేవించినా, రవాణా చేసినా, అమ్మినా నషా ముక్త భారత్ అభియాన్ హెల్ప్‌లైన్ నంబర్ 14446ను ఫోన్‌ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాలదుర్వినియోగంపై జిల్లా అధికారులు పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులచే ప్రతిజ్ఞచేయించారు.

## సంగారెడ్డిలో బిజెపి తిరంగా యాత్ర

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 13, ప్రభాతవార్త:**
భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు బిజెపి సంగారెడ్డి పట్టణశాఖ అధ్యక్షులు దోమల విజయకుమార్ ఆధ్వర్యంలో తిరంగాయాత్రలో భాగంగా పట్టణంలోని జిల్లాకోర్టు వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని పరిశుభ్రంచేసి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మందుల నాగరాజు, కసిని వాసు, ద్వారకా రవి, శివంగుల నాగరాజు, ద్వారక శివ, అజయ్, రవీందర్, లింగమూర్తి, గోవింద్, బాబాచారి, కులకర్ణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రయోధుల త్యాగాలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో సమరయోధుల త్యాగాలు మరువలే నివని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యురాలు–మాజీ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్–చందుపట్లగూడ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చ సభ్యులు కొన్నె మాధవి, సి.చంద్రకళ మహిళా మోర్చ సభ్యులు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవరణను శుభ్రం చేసి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, పడిగెం వీరేశం, కోశాధికారి మెడబోయిన నరేశ్, మాజీ ఉపర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బేలె సురేశ్, కట్ట మధుసూధన్‌రెడ్డి, లాలయ్య, బూత్ అధ్యక్షురాలు ఆకుల పద్మ, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 18 నుంచి లైసెన్సు సర్వేయర్‌ల శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 13, ప్రభాతవార్త ః** జిల్లాలో రెండవ విడత లైసె న్సు సర్వే సిస్టం క్రింద ఎంపిక కాబడిన 128 మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల ఆగష్టు 18 న సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్లతో మగ్దుల్ చిట్టంపల్లిలో గల డీపీఆర్‌సీ బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఆర్ఎస్‌కే పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై,బెల్టులు



విద్యార్థులకు టై,బెల్టులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** ఆర్ఎస్‌కే పౌండేషన్ అధ్వర్యంలో దాతలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలురి రమేష్‌బాబు సహకారంతో బుదవారం పెద్దేముల్ మండలం ఇందూరు జడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో 15వ ఆగస్టును పురస్కరించుకొని 250 మంది విద్యార్థులకు టై,బెల్టులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌కే పౌండేషన్ చైర్మెన్ రొంపల్లి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా మొదటి సేవా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కలిమి చెర్ల రమేష్, ఆగిరు మహేష్, సోమశేఖర్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవతకు అభిషేకం..రూ.10 వేలు విరాళం



నాగదేవత అభిషేకంలో పాల్గొన్న సునీతరమేశ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో నాగదేవతకు అభిషేకం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన కన్నురి సునీత రమేశ్ దంపతులు శ్రావణ మంగళవారం సందర్భంగా 108 కొబ్బరికాయలతో అభిషేకం చేసి అర్చన పూజలు చేశారు. అర్చకులు శ్యామ్‌కుమార్ మంత్రోచ్చారణాల మధ్య పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి నాగదేవతలను పూజించి ఆలయ అభివృద్ధికి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కంట్లం గౌరీశంకర్, ఎర్రోళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా బిజెపి తిరంగా ర్యాలీ

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజీగూడలో బిజెపి నాయకులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కునాయక్ పాల్గొని మాట్లాడారు. నాయకులు జాతీయ పతాకాన్ని చేతబూని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా తిరంగా ర్యాలీ జరిపారు. హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా నాయకులు రహదారిపై భారతజెండాను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు గొంగళ్ల బాలేశ్, ధరావత్ తోర్యానాయక్, రాజారమేశ్, కనకచారీ, గిరి, గొరిగె శ్రీనివాస్, కోన మల్లేశ, రేతి వెంకటేశ్, గంజి వంశీకుమార్, బండారు రవిశంకర్, నూతన్ మిశ్రా, కవిత, రాధ, అనిల్‌చారీ, పల్లె బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ రాఘవేంద్ర స్వామి ఆలయంలో చోరీ

**మేడ్చల్, ఆగష్టు 13. ప్రభాతవార్త ః** ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో గల రాఘవేంద్రస్వామి ఆలయంలో గత మూడు రోజుల నుండి హరిహర మహోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం రాత్రి పండితులు పూజలు ముగించి అనంతరం భక్తులు ఆలయంలోనే బస చేశారు. రాత్రి వారి నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని తుండగులు భక్తుల వద్ద ఉనన్న ఒక ల్యాప్ ట్యాప్, 5 సెల్‌ఫోన్‌లను చోరీ చేశారు. ఉదయం చూసుకున్న భక్తులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు యూరియా అందించాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



రైతులతో మాట్లాడుతున్న హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితికి తీసుకు వచ్చాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో ఎరువులకోసం క్యూలో బారులుతీరిన రైతులను చూసి బుధవారం ఆయన పలకరించి మాట్లాడారు. రైతులకు యూరియా అందించలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వాలు పాలనసాగిస్తున్నాయని మండిపడ్డారు. యూరియా కోసం రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలకు ఉసురు తగులుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎంపిలు 8 మంది ఉన్నప్పటికీ ఎరువుల కొరత తీర్చడంలో విఫలమవుతున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కెసిఆర్ హయాంలో ఎరువుల కొరత లేదన్నారు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు చేసుకొని వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టామని గుర్తుచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయారు కానీ ఎరువుల కొరత తీర్చడం లేదన్నారు. స్వయాన తన సొంత పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి తిట్లు ఎక్కువ పని తక్కువ అని అన్నారని ప్రజలకు కావాల్సింది తిట్లుకాదు పని కావాలన్నారు. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ద్యాస పని మీద లేదన్నారు. ఓటీపీ ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలన్నారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. బిజెపి రైతు వ్యతిరేక ప్రభుత్వమని నానోయూరియా వాడాలని చెప్పడం పై రూ.500 అదనపు భారం పడుతుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోవడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుందన్నారు. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ఈ సందర్భంగా రైతులు యూరియా కొరతతో పడుతున్న ఇబ్బందులను హరీష్‌రావుకు వివరించారు. వెంటనే హరీష్‌రావు వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## చిట్టాపూర్‌లో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి), ఆగష్టు, 13 ప్రభాతవార్త :** అక్బర్‌పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి చిట్టాపూర్ గ్రామస్థుల సహకారంతో అందిస్తున స్పోర్ట్స్ యూనిఫాం చైర్మన్ వెంకటయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ స్కూల్ ను వినియోగించుకొని మంచి విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ అధ్యాపక బృందం, గ్రామ ప్రజలు, యువకులు చైర్మన్ వెంకటయ్యకు పాఠశాలలో కొంతవరకు వసతులు లేనందున వాటికి సహకరించి వసతులు కల్పించాలని కోరగా వారికి రూ. 10,000 ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో నీ విద్యార్థుల సంఖ్యను 31 ఉండగా ఈ విద్య సంవత్సరని కి గాను 82 మంది విద్యార్థులు పెంచినందుకు ఉపాధ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, చైర్మన్ వెంకయ్యను శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతల తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడిన వారందరికీ శాలువాతో సన్మానం చేసి అభినందించారు.కార్యక్రమంలో విద్యాధికారి దోమకొండ అంజగౌడ్, చిట్టాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ పోతనక రాజయ్యా, కూతురు కుమార్, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, జయమ్మ ,విద్యార్థులు, తల్లి తండ్రులు,గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి : డిఇవో



మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

**చిన్నశంకరంపేట,ఆగష్టు 13,ప్రభాతవార్త:** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడానికి కావలసిన ఉపకరణాల వినియోగం గురించి ఉపాధ్యాయులు తెలుసుకుంటారని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంవో సుదర్శన మూర్తి, ఎంపీడీవో దామోదర్, ఎస్ఐ నారాయణగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, ఆగష్టు 13, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులక మత్తు పదార్థాలు, పోక్సో చట్టం, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడుచేసుకోవద్దన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లితండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ విద్యలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్య నిరోదక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శశిధర్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




మాట్లాడుతున్న ఎస్ఐ నారాయణగౌడ్

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -తహసీల్దార్ హేమంత్‌కుమార్

**సిర్గాపూర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురిసినందున, రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ హేమంత్‌కుమార్ సూచించారు. గ్రామాల శివారులోని వాగులు వంకల వద్దకు సరదా కోసం వెళ్లవద్దని, విద్యుత్ స్థంభాలకు తాకవద్దని, చెట్ల కింద నిలుచుకూడదని హెచ్చరించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తండా ఉండాలన్నారు. అత్యవసరమైతే కాని గ్రామం దాటవద్దన్నారు. వాగు వద్ద ఇద్దరు కానిస్టేబుల్‌లను ఉంచామని, వాగు ప్రవాహాన్ని గమనిస్తూ ఉండాలని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తహసీల్దార్ హేమంత్‌కుమార్ వివరించారు.

## భారీ వర్ష సూచన... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిన్నశంకరంపేట, ఆగష్టు 13,ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మాలతి సూచించారు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున శిథిలావస్థకు చేరిన నివాసాలను విడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోకి రావాలన్నారు. విద్యుత్తు, వైద్యశాఖ, గ్రామాధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చిన్నశంకరంపేట, ఆగష్టు 13,ప్రభాతవార్త:** మండల పరిధి జంగరాయి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బండెల ప్రభాకర్ తల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి బుధవారం ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గడ్డం సురేష్ తల్లి సాలవ్వ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో లావణ్యరెడ్డి, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, కుమార్‌గౌడ్, శ్రీనివాస్, బాచుపల్లి యాదగిరి, రవిందర్‌రెడ్డి, లాలు నాయక్, పాండు, సుధాకర్, శంకర్, రాజ్ కుమార్, అత్తిలి నాగరాజు, ఇమ్మడి నరేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### -ఒకరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషయం

### -పలువురికి తీవ్రగాయాలు

**అల్లాదుర్గం, ఆగష్టు 13, ప్రభాతవార్త:** ఆటోను ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురి పరిస్థితి విషమంగా ఉండటంతో పాటు పలువురికి తీవ్ర గాయాలపై సంఘటన మండల పరిధిలోని చిల్వెర్ వద్ద 161వ జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు నారాయణఖేడ్ నుంచి లింగంపల్లి వైపు వెళుతుండగా చిల్వేర వంతెన వద్ద ఆగి ఉన్న ఆటోను ఆర్టీసి బస్సు బలంగా డీకొంది. ఆటోలో ప్రయాణానికి సిద్దంగా ఉన్న 5 మంది తీవ్ర గాయాలకు గురవ్వగా ఇద్దరి పరిస్థితి విషయంగా ఉండటంతో చికిత్స నిమిత్తం 108లో జోగిపేట ఆసుపత్రికి తరలించారు. మో ముగ్గురిని నేషనల్ హైవే వాహనంలో జోగిపేట ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు.

## యువకుడి అదృశ్యం

**వర్గల్, ఆగష్టు 13 (ప్రభాతవార్త):** పనికి వెళ్లిన యువకుడు అదృశ్య మైన సంఘటన ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో జరిగింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం... ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల కనకరాజు(30) సింగాయపల్లి గ్రామంలోని సుమతి సీడ్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈనెల 12వ తేదీన ఉదయం కంపెనీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌చేసి ఉండగా చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కనకరాజు భార్య రజిత గౌరారం పోలీసు లను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ గవర్నర్, ఎంపి, ఎమ్మెల్యే



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని రాక్ ఎన్‌క్లేవ్‌లో బుధవారం జరిగిన గొంగళ్ల వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ గొంగళ్ల స్వామి మనువడు మధుసూధన్–ప్రగ్నల వివాహం ఘనంగా జరుగగా హరియానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, కాంగ్రెస్ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లతో పాటు నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఎండి రాహుల్‌రాజ్, మాజీ చైర్మన్లు డొంకెన బిక్షపతిగౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, బొక్క స్రవంతి, మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యురాలు కొమ్మిడి శోభారాణి, మున్సిపల్, మండలశాఖల బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటాలి



**అత్తాపూర్ ఆగష్టు13,ప్రభాతవార్త :** జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని ,జాతీయ సమైక్యతను చాటాలని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు.హర్ ఘర్ తీరంగా ర్యాలీలో భాగంగా బుధవారం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో హైదర్‌గూడలో సుభాష్ చంద్రబోస్ , సర్దార్ వల్లభాయ్ పటేల్ ,నాలీ గూడాలో భగత్ సింగ్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను శుభ్రం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ,గౌరవం ,దేశభక్తి భావనలను పెంపొందించాడానికే తీరంగా ర్యాలీ అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ పైన జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి జిల్లా సెక్రెటరీ కొమురయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్ జయనంద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రావుల జగన్ వెంకట్రెడ్డి శ్రీకాంత్ చారి విజయ స్వామి శివ శ్రీను జితేందర్ సింగ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

**అత్తాపూర్ ఆగష్టు13,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన గిద్దయ్య, నాగమ్మల కుమారుడు మధు (28) నాగర్‌కర్నూల్‌లోని ఒక ఆయిల్ మిల్లులో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మొదట హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన ఆయన, పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం పంజాగుట్టలోని సువిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మధు పేద కుటుంబానికి చెందినవాడు. తండ్రి అనారోగ్యంతో ఉండి పని చేయలేకపోతుండగా, తల్లి కూలి పనులు చేసి జీవనం సాగిస్తోంది. ఇప్పటికే చికిత్స కోసం కుటుంబం 40 గజాల స్థలాన్ని అమ్మి రూ.12 లక్షలు ఖర్చు చేసింది. అయితే ఇంకా రూ.70 వేల బకాయి కారణంగా చికిత్స కొనసాగించడం కష్టమైంది. ఈ విషయం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మానవ సేవే మాధవ సేవా" ప్రతినిధుల దృష్టికి రావడంతో, వారు బుధవారం మధు కుటుంబానికి రూ.8,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, దినేష్, మంజుల, అనిత, జి. నాగమణి, గాయత్రి, ఎం. హేమలత ఉన్నారు.దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడికి 18 నెలల కారాగార శిక్ష

### -వివరాలు వెల్లడించిన కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల, ఆగష్టు 13, ప్రభాతవార్త ః** గత సంవత్సరం కుల్కచర్ల మండల కేంద్రంలో చైన్ స్నాచింగ్ కు యత్నించిన నిందితుడికి 18 నెలల కారాగార శిక్షను న్యాయమూర్తి విధించినట్టు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం కుల్కచర్ల ఎస్ఐ మాట్లాడుతూ, గత సంవత్సరం సెప్టెంబర్ 22న ఉదయం 7 గంటల ప్రాంతంలో కుల్కచర్ల మండల కేంద్రంలో కిరాణా షాప్ నిర్వహిస్తున్న మలిపెద్ది రత్నమాల దగ్గర నిందితుడు ఎండి జావిద్ సిగరెట్లు కావాలని ఆమెను అడిగి మెడలోని పుస్తెలతాడు ను అపహరించడానికి ప్రయత్నించాడు. ఆ ప్రయత్నంలో ఆమె బిగ్గరగా అరవడంతో స్కూటీపై వచ్చిన మరో వ్యక్తి నిందితుడు స్కూటీపై పారిపోయారు. అదే రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందించగా గత ఎస్సై అన్వేష్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు అని తెలిపారు. కేసు విచారణలో భాగంగా నిందితుడికి నేరారోపణ రుజువు కావడంతో నింధితుడికి 18 నెలలు కారాగార శిక్ష న్యాయమూర్తి విధించినట్టు తెలిపారు.ఈ కేసులో చురుకుగా వ్యవహరించిన గత ఎస్సై అన్వేష్ రెడ్డి, ప్రస్తుత ఎస్సై రమేష్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీనా బేగం, కోర్టు కానిస్టేబుల్ వెంకటేష్‌లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అభినందించినట్లు తెలిపారు.

## వర్షాలపై అధికారుల సమీక్ష..వాగు పరిశీలన



ఎరుమల్లె వాగును పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎస్ఐ, సిబ్బంది

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** భారీవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్‌లో అధికారులు వర్షాలపై సమీక్ష జరిపారు. ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ డిఎస్.రజిని అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడ్చల్ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రకటించడంతో వరద కారణంగా వచ్చే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులు చర్చించారు. ఆయా శాఖల అధికారులు వానలకు ఎప్పటికప్పుడు స్పందించి సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రెండు వైపులా నుంచి వస్తున్న వరదనీటితో ఎరుమల్లెవాగులో నీటి ప్రవాహం పెరిగిపోవడంతో బైపాస్ రహదారి సర్వీస్‌రోడ్డుపై వాహనాల రాకపోకలను నియంత్రించాలని నిర్ణయించారు. అనంతరం అధికారుల బృందం ఎరుమల్లెవాగును పరిశీలించి వరద ఉధృతిని తెలుసుకున్నారు. ఈసమీక్షా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, నాయబ్ తహశీల్దార్ రాజేందర్, ఇరిగేషన్ ఏఈ పరమేశ్, గిర్దావర్లు సాయిరాం, కావ్య, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్‌దారులు అంటే ప్రభుత్వానికి చిన్నచూపు

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

**హుస్నాబాద్ రూరల్, ఆగష్టు 13,ప్రభాతవార్త :** పెన్షన్‌దారులు అంటే ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు చిన్నచూపు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన వికలాంగుల సన్నాహక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షన్‌దారులకు పెన్షన్ పెంచుతామని పాలకులు చెప్పారు ప్రతిపక్షాలు ప్రశ్నించరని మండి పడ్డారు. పాలకుల ప్రతిపక్షాల వైఫల్యం కారణంగానే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకోసం పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సామాజిక పెన్షన్ల మీద ఆధారపడిన పేద ప్రజలు 50 లక్షల మంది ఉన్నారని, మరి కొంత మంది ఆరేడేళ్లుగా కొత్త పెన్షన్ల మంజూరుకోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. పక్క రాష్ట్రం ఏపిలో చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌లు పెంచి ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 3న హైదరాబాద్‌లో జరిగే వికలాంగుల, చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు, పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పవన్ కుమార్ రెడ్డి రాజీనామా

**కేశంపేట ఆగస్టు 13 ప్రభాతవార్త**

కేశంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. గత కొంతకాలంగా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామస్తుల మన్ననలు పొందాడు. పార్టీలో చురుగ్గా ఉంటూ అభివృద్ధి కోసం ఆకాంక్షించే యువకుడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం పట్ల కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో యువతకు సరైన ప్రాధాన్యం లభించకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తలసాని పవన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలియజేశారు.

## దేశం పట్ల అంకిత భావంతో మెలగాలి


తిరంగా యాత్రలో నాయకులు చిన్నారులు

**మర్పల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల కేంద్రలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యత్ర నిర్వహించారు. జిల్లా పార్టీ అద్యక్షులు రాజశేఖర్‌రెడ్డి కన్వీనర్ నాగన్న.లు మాట్లాడుతూ దేశం పట్ల ప్రతి పౌరుడు దేవ భక్తి,గౌరవం ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు దేశంపట్ల అంకిత భావంతో కలిగి ఉండాలన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండను సగర్వంగ ఇంటిపై ఎగుర వేసుకునే వెసలు భాటు చట్టం కల్పించిన ఘనత మన ప్రధానికి దక్కిందని అన్నరు. స్వతంత్రు ఉద్యంలో ఎందరో మహానీయుల త్యాగవలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛస్వతంత్రం అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు రమేశ్వర్‌రెడ్డి,యాదవరెడ్డి ,కుమార్,మహేశ్వరి, మహేష్, యాదయ్య,శ్రీకాంత్ మదు,పలురు నాయకులు పాల్గోన్నారు.

### ఉపాధి హామీ పనులు పరిశీలించిన ట్రైనీ కలెక్టర్


పనుల వివరాలు తెలుసుకుంటున్న సహాయక కలెక్టర్

**నవాబుపేట ఆగస్టు 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వట్టిమీనపల్లిలో నిర్వహించిన ఉపాధి హామి పనులను బుధవారం శిక్షణ సహాయక కలెక్టర్ హర్షచౌదరి పరిశీలించారు. ఉపాధి హామి పథకం నిధులతో నిర్మించిన పశువుల కొట్టం, నర్సరీ, గ్రామపంచాయతీ నూతన భవనాన్ని కూడా ఆయన పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను ఎంపిడివో, ఏపివోలను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రతి అంశాన్ని వివరంగా విరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ, ఏపివో సక్కుదేవి, ఆసి జ్యోతి, గ్రామ కార్యదర్శి, టిఏలు, తదితరులు పాల్గోన్నారు.

## సిపిఐతో 35 వసంతాల అనుబంధం

### జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇందూర్‌పాటి

**నవాబుపేట ఆగస్టు 13,ప్రభాతవార్త :** విద్యార్థి దశనుండే ఎర్రజెండాను భుజాన వేసుకుని ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ప్రజా క్షేత్రంలో నిల బడి కలబడి 35 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మండల పరిధిలోని ఆర్కతలకు చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇందూర్‌పాటి గోపాల్‌రెడ్డి బుధవారం విలేకరులకు ఇచ్చిన ప్రకటనలో ఆయన ప్రజా సమస్యలపై చేసిన పనులను వివరించారు. చిన్నప్పుడు విద్యార్థి దశలోనే సిపిఐ నినాదాలను వంట పట్టించుకుని 1990 అప్పటి జిల్లా ఇంచార్జీ దేవరాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అప్పటి నుండి నేటివరకు మొక్కవోని అభిమానంతో ఎర్రజెండా నీడలో కొనసాగుతున్నట్లు వివరించారు. డివిజన్ కార్యదర్శిగా, ప్రస్తుతం జిల్లా క్యావర్గ సభ్యునిగా పార్టీకి సేవసంధిస్తున్నట్లు తెలిపారు. 19 పోలీసు అక్రమ కేసులు నమోదైయ్యాయని 8 సార్లు జైలుకు వెళ్ళినట్లు పేర్కోన్నారు. తన 35 సంవత్సరాల ప్రయాణంలో ప్రజా పక్షాన నిలిచి పపెత్తందారి తనంపై, కార్పోరేట్ విధానాలపై, కునిర్మూలనపై పోరాటం చేసినట్లు తెలిపారు. అందుకు ఎందరో ఉద్యమకారు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోఅటం చేశానని వివరించారు. సత్తువ ఉన్నాళ్ళు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటానని అన్నారు.

### విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం అభినందనీయం ..ప్రధానోపాధ్యాయులు గోబ్ర్యానాయక్


విద్యార్థులకు బెల్టులు, టైలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**పెద్దేముల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పాఠశాల పూర్వ విద్యార్థి హజార్ విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులుగోబ్ర్యానాయక్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక పూర్వ విద్యార్థి కానిస్టేబుల్ హజార్ విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ ఎం గోబ్ర్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు టై, బెల్టులతో పాటు ప్రభుత్వం అందించే సెకండ్ ఫేస్ యూనిఫామ్స్ ను పంపిణీ చేసినట్లు చెప్పారు. స్థానిక పాఠశాలలో చదివి ప్రయోజకుడైన పూర్వ విద్యార్థి హజార్ పాఠశాల రుణం తీర్చుకోవడం హర్షనీయమని అన్నారు.పుట్టిన ఊరును, చదివిన పాఠశాలను మరిచిపోకుండా వాటి రుణం తీర్చుకోవడంలో ఉన్న సంతృప్తి మరెందులోలేదని అన్నారు. హజారీను ఆదర్శంగా తీసుకొనిమరికొందరు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టం తో పాటు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, యండి, సలీమ్, వివిఏ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సప్పగూడలో సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభం


నర్సప్పగూడలో సీసీ నిర్మాణ రోడ్డు ప్రారంభిస్తున్న మాజీసర్పంచ్ కావలి కృష్ణ.

**నందిగామ ఆగస్టు 13. ప్రభాతవార్త:**
మండలంలోని నరసప్పగూడ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద హెచ్ఎండి ఏ నిధులు 14 లక్షలతో బుధవారం మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యం లో సీసీ రోడ్డు వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్, మాజీ వార్డు సభ్యులు కాట్నబాల, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జగ్గ శేఖర్, నీరటి శివకుమార్, నీరటి కిరణ్ కుమార్, కొంగరి యాదయ్య, బి నందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడివో కిష్టయ్య



**కేశంపేట ఆగస్టు 13 ప్రభాతవార్త**
అధిక వర్షాల దృశ్య కేశంపేట మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తగా ఉండాలని ఎంపీడీవో కిష్టయ్య అన్నారు. బుధవారం కేశంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో కిష్టయ్య మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా రోడ్ల పైన బ్రిడ్జిలపైన వాగుల్లో నీళ్ల ప్రవహించే ప్రవాహాలలో తొందరపాటున వాగులు, కాలువలను దాటేందుకు ప్రయత్నాలు చేయకూడదని అన్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదన్నారు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని అన్నారు, తడి ఉన్న కరెంటు స్తంభాలను తాకవద్దన్ని అన్నారు, అత్యవసరమైన పరిస్థితిలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు, పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర సమాచార నిమిత్తం మండల ప్రజా పరిషత్ కార్యాలయం కేశంపేటలో 24/7 గంటల కంట్రోల్ రూమ్ అత్యవసర సమయాలలో ఈ కింది నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించాలని ప్రజలకు సూచించారు. సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి 9989190025, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు. 9704538245. టైపిస్టు జయ ప్రకాష్ 9885375384. మండల పరిధిలో ఇలాంటి విపత్తులు జరిగిన అత్యవసర సమయంలో ఈ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని ఆయన అన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి మండలంలో ఎలాంటి విపత్తులు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డానిక తహసీల్దార్ అజాం అలీ, మండల వ్యవసాయ అధికారిని శిరీష, ఎంఈఓ చంద్రశేఖర్, ఏఈ నర్సింగ్ రావు, ఇరిగేషన్ ఏఈ గీత, ఎలక్ట్రిషన్ ఏఈ ఈశ్వర్, ఏపీఓ అజిత్, డాక్టర్ దివ్య, మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హరితహారంలో ఆదర్శం ఎలుగొండగూడ పాఠశాల : ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి

**షాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
హరితహారంలో ఎలుగొండగూడ ఆదర్శంగా నిలుస్తుందని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్, గ్రామ పెద్దలతో కలిసి బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మొక్కలు నాటి పాఠశాల ఆవరణను ఆహ్లాదకరంగా మార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతూ, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాన్ని చురగొని పాఠశాలను బలోపేతం చేస్తున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాలకు ప్రహరీ, స్టేజి, ఆవరణలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేస్తున్న రవీందర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, యాదయ్య, బలరాం, శ్రీనివాస్ చారి, రవి, కుమార్, మురళి, శ్రీనివాస్, కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్, ఉపాధ్యాయులు జేమ్లా, మోనిక, సి ఆర్ పి అనిబిసెంట్, గ్రామస్తులు, పాల్గొన్నారు.


ఎలుగోండగూడ గ్రామ పాఠశాలలో మొక్కలు నాటుతున్న సీఐ కాంత రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్, గ్రామస్తులు

## దేశభక్తిని పెంపొందించడం మోడీ ప్రభుత్వ విధానం : శైలజ హరినాథ్

**మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త :**
దేశానికి సేవ చేసిన మాజీ సైనికులను గౌరవించడం ద్వారా దేశభక్తిని పెంపొందించడం బీజేపీ ప్రభుత్వ విధానమని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ అన్నారు. స్వతంత్ర సంబరాలను పురస్కరించుకుని బుధవారం మేడ్చల్‌లో పదవీ విరమణ పొందిన మాజీ ఆర్మీ సైనికుడు చంద్రశేఖర్ రెడ్డిని బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శైలజ హరినాథ్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే దేశానికి సేవ చేసిన వ్యక్తులను గౌరవించే సంప్రదాయం బలంగా ప్రారంభమైందని అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు నిత్యం కాపలా కాయడం వలనే మనం సురక్షితంగా జీవించగలుగుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జవాన్ల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగం అర్జున్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వంశీ వంజరి, నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, వేలూరి సంతోష్, రాజేష్, గౌలికర్ మహేష్, అవినాష్ చారి, డి. సాయికుమార్, నరేందర్, హరిబాబు రెడ్డి, జాకెట్ బాబు రాజ్, నర్సింగ్ రావు, నిఖిల్, శ్రీరాములు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో మాజీ సైనికుడు చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ, పార్టీ నాయకులు

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులతో తహసీల్దార్ సమీక్ష

**శామీర్‌పేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**
భారీ వర్షాలు మూడు రోజుల పాటు రానున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి మండల సంబంధిత శాఖల అధికారులతో ప్రజల అప్రమత్తతకు సమీక్షించారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, పోలీసు, విద్యుత్, వైద్య సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశంను నిర్వహించారు. రానున్న మూడు రోజుల పాటు భారీ అతి భారీ వర్షాలు ఉన్నందున చేపట్టాల్సిన ముందు జాగ్రత్తలపై చర్చించారు. ప్రధానంగ లోతట్టు ప్రాంతాల్లో ఉండే గ్రామాలు, కాలనీలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్ణయించి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తహసీల్దార్ యాదగిరిరెడ్డి, కమిషనర్ జ్యోతి, కమిషనర్ చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఇప్పటికే కంట్రోల్ రూమ్ నెంబరు 9154215668ను ఏర్పాటు చేసినట్లు సమస్యలు ఉన్నా, సహాయం కావాలన్నా కంట్రోల్‌రూమ్ నెంబరును సంప్రదించాలని కమిషనర్ జ్యోతి పేర్కొన్నారు. శామీర్‌పేట మండల తహసీల్దార్, తూంకుంట మున్సిపల్ కమిషనర్, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ వర్షాల పట్ల ముందస్తు చర్యలు ప్రజల అప్రమత్తతకు సంబంధిత శాఖల అధికారులను,సిబ్బందిని అప్రమత్తం చేశారు.

**..మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో..సమీక్ష**

రానున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి సంబంధిత శాఖల అధికారులు,సిబ్బందితో సమీక్షించారు. బుదవారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, సంబంధిత మండల,మున్సిపల్ అధికారులు,సిబ్బందితో సమీక్షించారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండటానికి సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండి అందుబాటులో ఉండి సేవలు అందించాలని తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి సూచించారు.


శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి పలువురు అధికారులతో భారీ వర్షాల పట్ల అప్రమత్తతకు సమీక్షించిన దృశ్యం

## అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు : అమర్


ఎదులాబాద్‌లో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కీసరగుట్ట డైరక్టర్ అమరేందర్, నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేస్తుందని శ్రీభవానిరామలింగేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు సామల అమరేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని వార్డు కార్యాలయం ఆవరణలో బుధవారం కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్‌తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొని లబ్దిదారులకు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. రేషన్‌కార్డు లేని పేదలు ధరఖాస్తు చేసుకోగా విచారణ జరిపిన అధికారులు నూతన కార్డులను మంజూరు చేశారు. ఈమేరకు రెవెన్యూ సిబ్బంది విఠల్ ఆధ్వర్యంలో నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు రేషన్‌కార్డు పత్రాలను అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులకు రేషన్‌కార్డులు ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన రేషన్‌కార్డులను మంజూరు చేస్తూ హామీలను దశలవారిగా అమలు చేస్తుందని అమరేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కందుల కుమార్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, మాజీ వార్డుసభ్యులు మెట్టు రమేష్, ఇందిరమ్మ కమిటటీ సభ్యులు బింగి రాజేందర్‌గౌడ్, బొంత రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో వర్షాలతో రోడ్లు గుంతల మయం

**-రోడ్లు మరమ్మతు పనులు చేయించాలి**

**-మున్సిపల్ కమిషనర్ జ్యోతిని కలిసిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్**


తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతికి మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్ వినతిపత్రం అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లో కురుస్తున్న వర్షాలతో రోడ్లు గుంతలమయంగా మారినట్లు వినాయక చవితి పండుగ ఉన్నందున వెంటనే పరిశీలించి రోడ్ల మరమ్మతు పనులు చేయించాలని దేవరయాంజాల్ గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇ.ఉమాశ్రీనివాస్ తరపున తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతిని మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రంను అందజేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో పలు రోడ్లు గుంతలమయంగా మారినట్లు మరమ్మతు పనులు చేయించాలని ఆయన కోరారు. దేవరయాంజాల్ ఎన్టీఆర్ చౌరస్తా నుంచి రామాలయం వరకు బిటి రోడ్డు గుంతలమయంగా మారినట్లు పేర్కొన్నారు. అదే విధంగా మహాలక్ష్మి కాలనీలో (16వవార్డులోని) నీరు నిల్వ ఉండకుండ ఓపెన్ జామ్ పెట్టించాలని కోరారు. వర్షాలతో రోడ్లు గుంతలుగా మారటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ నెలలో వినాయక చవితి పండుగ వినాయక ఉత్సవాలు జరుగనున్నందున వెంటనే స్పందించి రోడ్లను మరమ్మతు పనులు చేయించాలని దేవరయాంజాల్ గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్ కమిషనర్ జ్యోతిని కోరారు.

## నేడు షాబాద్‌లో మహా తిరంగా ర్యాలీ

### బిజెపి మండలాధ్యక్షుడు మద్దూరు మానయ్య


సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు.

**షాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
జాతీయఐక్యతను, మన స్ఫూర్తిని చాటిచెప్పే ఈ మహోన్నత కార్యక్రమమైన మహా తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మద్దూరు మానేయ తెలిపారు. గురువారం నిర్వహించే మహా తిరంగా ర్యాలీ నిర్వహణపై షాబాద్ మండల కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాబాద్ మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు మహా తిరంగా ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివర్ణ పతాకానికి వందనం చేసేందుకు, మన ఐక్యతను చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మండల ఎన్నికల ఇంచార్జి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు, పాల్గొంటున్నాయి కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పూడూరు తహాశీల్దారు

**పూడూరు, అగష్టు 13, ప్రభాతవార్త :**
బంగాలఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పూడూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహాశీల్దారు భరత్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న రెండు రోజులపాటు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వాగులు,వంకలు దాటే ప్రయత్నం చేయరాదని వివరించారు.గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలను తాకరాదని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉండరాదని ప్రజలకు తెలియజేశారు.గ్రామాల్లోని వాగులవద్ద ప్రజలు దాటకుండా ఉండేందుకు భారీకేడ్లను ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు.

### వర్షం కురిస్తే సహాయక చర్యల కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు


మేడ్చల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం

**మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త :** రాబోవు రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినందున మేడ్చల్ పురపాలక సంఘ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగా మున్సిపల్ పరిధిలో మూడు ప్రత్యేక బృందాలను (ఎనిమిది గంటలకు ఒక బృందం చొప్పున) ఏర్పాటు చేసి 24 గంటల పాటు విధుల్లో ఉండే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. తీవ్ర వర్షం కురిసిన నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఈ ఫోన్ నెంబర్ 9392011506 కు సమాచారం ఇచ్చి తగు విధముగా పురపాలక సంఘ సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై


జూనియర్ కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై బి.రాజ్‌కుమార్

**దౌల్తాబాద్,ఆగష్టు 13,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముక్తభారత్ అభియాన్ ప్రోగ్రంలో భాగంగా దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్ విద్యార్థుల చేత బుధవారం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మడం గాని,కొనడం గాని,అక్రమ రవాణా చేసే వ్యక్తుల యొక్క సమాచారాన్ని సంబందిత అధికారులకు తెలియజేస్తానని డ్రగ్స్ రహిత సమాజమే అక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి రాజేందర్‌కు దళిత రత్న అవార్డు


తక్కలపల్లి రాజేందర్ కు దళిత రత్న అవార్డును అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు13, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు తక్కల్లపల్లి రాజేందర్ కు దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. తక్కల్లపల్లి రాజేందర్ 2024 సంవత్సరం నుంచి దళిత జర్నలిస్టు సమస్యలు హక్కుల కోసం అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారు. ఆయన చేసిన సేవలను కృషిని గుర్తించి దళిత అవార్డును ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య, ఉత్సవాల కమిటీ అధ్యక్షులు ఇటుక రాజు చేతుల మీదుగా ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఆగస్టు 13,ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన రావిచెడు రావిచెడు జంగయ్య అనే వ్యక్తి బుధవారం ఉదయం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన జంగయ్య హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన గురయ్యారు. మృతుని కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కుమార్ శంకర్ పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు, వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ 3000 రూపాయలు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు రమేష్ పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ సర్పంచ్ కడమను శ్రీశైలం, వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, నాయకులు అంజయ్య లింగయ్య రవి లక్ష్మయ్య రమేష్ మద్దూర్ సత్యనారాయణ వెంకటేష్ కుమార్ రవి పులిజాల యాదయ్య కటిక శీను రాజు మద్దూర్ మహేష్ నాయకులు అంజయ్య లింగయ్య రవి లక్ష్మయ్య రమేష్ మద్సత్యనారాయణ వెంకటేష్ కుమార్ రవి పులిజాల యాదయ్య కటిక శీను రాజు మద్దూర్ మహేష్ కృష్ణయ్య లింగయ్య జంగయ్య రమేష్ బిక్షపతి ఇస్తారు సత్తయ్య రావిచెడు మల్లేష్ సుమన్ కృష్ణయ్య లింగయ్య జంగయ్య రమేష్ బిక్షపతి ఇస్తారు సత్తయ్య రావిచెడు మల్లేష్ సుమన్ తదితల్లున తదితరులున్నారు.